# శ్రీ రమణ జ్యోతి

సంపుటి-43 సంచిక - 10 హైదరాబాదు అక్టోబరు, 2023 పేజీలు - 52 రూ. 10/- సంవత్సర చందా : రూ. 100/-

# SRI RAMANA JYOTHI

Vol - 43 Issue - 10 Hyderabad October, 2023 Pages - 52 Rs. 10/- Annual Subscription Rs. 100/-



BHAGAVAN SRI RAMANA MAHARSHI



*ARUNACHALA HILL* (అరుణాచల గిరి)

స్మరణమా త్రముననె పరముక్తి ఫలద । కరుణామృ తజలధి యరుణాచ లమిది ॥

| | |
|---|---|
| **శ్రీ రమణ జ్యోతి** | **Sri Ramana Jyothi** |
| అక్టోబర్ 2023 | October 2023 |
| ఈ సంచికలో ... | IN THIS ISSUE ... |


| | | | |
|---|---|---|---|
| **1.** | **డా॥ కే.యస్. గారి 111వ ప్రవచనం** | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| **2.** | **శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు (శ్రీ దేవరాజ మొదలియార్)** | జి. శ్రీహరిరావు | 13 |
| **3.** | **శ్రీ భగవాన్ నా జీవితంలోకి ఎలా ప్రవేశించారు?** | దోనెపూడి వెంకయ్య | 22 |
| **4.** | **కమలవాసిని "కమలాత్మిక** | రేణుక అయ్యల సోమయాజుల | 27 |
| 5. | Flame Without Smoke | Dr K Subrahmanian | 30 |
| 6. | Ashtavakra Gita - 17 | V Krithivasan | 36 |
| 7. | Ramana Yoga Sutras | Sri Krishna Bhikshu | 39 |
| 8. | The Importance of Yatra and Pradakshina | Suri Nagamma | 40 |
| 9. | Reminiscences of an Old Devotee | N. Ramachandra Rao | 44 |
| 10. | Encounters with Bhagavan - Part II | TR Kanakammal | 50 |


**Events in Sri Ramana Kendram in October 2023**

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 7th - Punarvasu Satsang - 6.30 - 7.30 p.m.
3. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.

(పాఠకులు దయచేసి తమ ఫోన్ నంబరు,e- మెయిల్ అడ్రెస్, శ్రీ రమణకేంద్రం ఆఫీసుకు వెంటనే ఫోన్ చేయగలరు)

(Readers are requested to kindly intimate the Sri Ramana Kendram Office, their Phone Number and e-mail address)


© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.



**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**

**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# ఆరాధన, ఆచారాల ఉద్దేశం

డా॥ కే.యస్. గారి 111వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా సంతోషంగా వుండాలని కోరుకుంటారు. అసలు మనం ఎందువల్ల సంతోషంగా వుండం; మన మనసులో విశ్రాంతి లేని స్థితిలో వుండడం వల్ల అలాగ అనిపిస్తుంది. మనసుపై అదుపు కలిగి వుండాలని వాంఛిస్తాం. కొందరిని మనం మతి స్థిమితం లేనివాళ్లని, పిచ్చివాళ్ళని భావిస్తాం. మనసుపై అదుపు లేని వాళ్ళని మతిస్థిమితం లేనివాళ్ళని అంటాం. అది మనకు ఎలా తెలుస్తుంది? మిగత వాళ్ళలో చాలమంది చేయని పనులు చేయడం. కాని అసాధారణ విషయమేమంటే మామూలు వ్యక్తుల కంటే మతిస్థిమితం లేని వాళ్ళు ఒక రకంగా మెరుగేనని చెప్పాలి. పిచ్చివాళ్ళు తాము ఏమి భావిస్తారో దానినే చెబుతారు. మనకు తోచిన లో భావాలను చెప్పక పోగలిగిన శక్తి వున్నందువల్ల మనం మతిస్థిమితం వున్నవాళ్ళమని అనుకొంటాం.

చిత్తవృత్తిని బయటకు చెప్పేవాళ్ళను సమాజం మతిస్థిమితం లేని వారిగా భావిస్తుంది. మనం పిచ్చి వాళ్ళనుకొనే వాళ్ళు నిజానికి నీతిగా వున్న సత్యవంతులు. వాళ్ళు చెప్పేదానికి, చేసేదానికి మధ్య తేడా వేండదు. కాని ఆ రకమైన ప్రవర్తనను మనం అంగీకరించం. మనం ఒకటి చెబుతాం, మరొకటి చేస్తాం, ఇంకొకటి ఆలోచిస్తాం. మతిస్థిమితం గలమనుకునే మనం అయత్నకృతంగా (అప్పటి కప్పుడు ఆలోచించక) చేయము గనుక, అలా భావిస్తాం. అందుకే

చేయదలచుకున్న వాటిని చేసే వ్యక్తులపై అదుపు చేయాలని సమాజం భావిస్తుంది.

**మనకూ అదుపు లేదు**

మనకు సంబంధించినంత వరకు, మనం చేసేది ఏమిటి? మతిస్థిమితం లేని పిచ్చివాళ్ళకు మనసుపై నియంత్రణ లేదంటాము. కాని మన మీద మనకు అదుపు వుందా? ఒక రకంగా చెప్పాలంటే మనం కూడ పిచ్చివాళ్ళంత పిచ్చివాళ్ళం. కాని మన భావనలను బయటకు చెప్పకుండ అదుపు చేసుకొనగలం.

మతిస్థిమితం లేని వ్యక్తికీ, చిన్న బిడ్డకు మధ్య పెద్ద భేదం లేదు. చిన్న బిడ్డ సంశయం లేకుండ తల్లిని నీవు బుద్ధిలేనిదానివి అంటుంది. ఏమి మట్లాడుతోంది తెలియక చిన్నబిడ్డ అలాగ అంటుందని మనం అంటాము. బిడ్డకు మాత్రం తాను తెలిసే మాట్లాడుతున్నానను కుంటుంది. కాని మనం మూర్ఖులమని అనుకొనేందుకు ఒప్పకోము గనుక బిడ్డ తెలియక అలాగ మాట్లాడిందని అంటాము. లోకంలో అలాగ జరిగి పోతుంది. అదే మనుమడు లేదా మనుమరాలు మాటలు అప్పడే మాట్లాడుతున్నప్పుడు అలాగ అంటే మనం నవ్వుకుంటాం, ఇతరులకు చెబుతాం కూడ.

అదే మనపై అధికారి మనల్ని బుద్ధి లేని వాడని అంటే, మనకు బాధ కలుగుతుంది. ఎందుకంటే అలాంటి సందర్భంలో మన హృదయం కాదు, మన మనసు గాయపడినట్లు అనిపిస్తుంది. ఒక

వ్యక్తి ఏదో గొణుగుతూ, మాట్లాడుతూ వుంటే పిచ్చివాడని అంటాం. కాని మన మనసు అలాగే నిరంతరం ఏదో ఒకటి అనుకొంటూనే వుంటుంది. కాని మనసు అంటున్నది మనం బయటికి నోటితో అనము. దానితో మనం అలాంటి వాళ్ళను మతిస్థిమితం వున్న సాధారణ వ్యక్తులని భావిస్తాం.

## హృదయంలో లీనం

మతిస్థిమితం లేని వ్యక్తికి, తాను బయటికి అంటున్న మాటలు అనవచ్చునా, లేదా అన్నది తెలియకపోవచ్చు. ఆ విషయం స్పృహలో గనుక ఉంటే అతడు అలా మాట్లాడడు. కాని సాధారణ వ్యక్తులకు మనసు కలతలో అవిశ్రాంతికరంగా ఉందన్నది తెలుస్తుంది. అందుకే మనసు అదుపు చేసుకోవాలని అనుకొంటాం. అలాగ ఎందుకని భావిస్తాం? ప్రతిరోజూ, గాఢనిద్రలో మనం కొంత శాంతిని అనుభవిస్తాం. అది మనసు హృదయం లీనమవడం వల్ల జరుగుతుంది. అందుకే, మనసు ఏ విషయాన్ని లోపలే మరీ మరీ అనుకోకుండ వుండటమేమో తెలుస్తుంది. మనందరికి కావలసినది అదే. సంతోషంగా వుండడం కోసమే మనం భజనలు, కొందరు పూజ, జపం, ధ్యానం మొదలైన వాటిలో గడుపుతాం. ఎన్నుకున్న పద్ధతి ఏదైనా అదే మంచిదని ఇతరులు ఆచరించే పద్ధతిని తప్పు పట్టకూడదు. మిఠాయిల విషయంలో కొందరు జిలేబీ బాగుంటుందనుకొంటే, ఇతరులు మరి ఏదో వస్తువును ఎంచుకున్నట్లే.

ఆఫ్రికా దేశస్థులు, మొక్కలు, చెట్లు, రాళ్లను పూజించడం ద్వారా శాంతిని పొందడానికి ప్రయత్నిస్తారు. మన దేశంలోనూ చెట్లను ఆరాధిస్తాం. పాశ్చాత్యులు మనం రాతివిగ్రహాలను పూజించడం గురించి వ్యాఖ్యానిస్తుంటారు. ఎవరికి ఎందులో తృప్తి లభిస్తే వాళ్ళు దానిని ఆచరిస్తారు. ఏది ఉత్తమమైనది, ఏది అధమం అనడం భావ్యం కాదు. వడ్రంగి తన వృత్తిలో కొయ్యను వాడతాడు. అదే ఊళ్ళలో మనం కొయ్యను కొని అందిస్తాం. గ్రామాలలో ధనవంతులు చెట్టును కొట్టి, వడ్రంగికి కొయ్యను వాడుకొనుమని చెబుతారు. వడ్రంగి ఈ కొమ్మలు, ఆకులు, పువ్వులు, పళ్ళు నాకెందుకు, నేనేమి చేస్తానని అన్నాడనుకుందాం. తనకు అనవసరమైనవి తీసి పడేసి, తన పనికి వచ్చేవి వాడుకోవాలి కదా! కాని అతనికి పనికి రావనుకునేవి, చెట్టుగా పెరగడానికి అత్యవసరమే. అవి దాని కోసం ఉద్దేశించబడినవి. ఇప్పుడు పనికి రావనుకున్నవి లేకుంటే అసలు యిప్పుడు కొయ్యను యిస్తున్న చెట్టే వుండేది కాదు.

## ఆచార కర్మలు

ఇక ఆచార కర్మల గురించి, ప్రతి ఒక్కరు తమకు తృప్తిని యిచ్చే ఆచారాన్ని పాటిస్తారు. నీవు అది మంచిది కాదని అనుకుంటే, దాని వల్ల అవతలి వ్యక్తికి ఏ ఉపయోగమూ వుండదు. నీవు చెప్పినందువల్ల ఎదుటి వారు దానిని ఆచరించ నక్కర లేదు, కాని దానిని ఆచరించడం వల్ల నీవు అలా వున్నావన్నది గమనిస్తారు. నీవు ఆచరిస్తున్నది ఎందుకు ఇతరులు చేస్తున్న దానికి వేరుగా

వున్నదని ప్రశ్నించవచ్చు. నాలాగ వుండడానికి తాము కూడ ప్రయత్నించవచ్చు. ఊరికే మాట్లాడడం వల్ల ఇతరులు మెచ్చుకోరు. నీవు మంచివాడైతే, ఆ మంచితనంతో ఇతరులను మెప్పించవచ్చు. అసలు మంచి వాళ్ళను తలచుకుంటే కూడ మనసు శాంతమయ మౌతుంది, మానసిక స్థిరత్వం కూడ చోటు చేసుకోవచ్చు. చెడ్డవారిని తలచుకుంటే కూడ మనసు కలత చెందుతుంది. సద్వ్యక్తిగా జీవించడమే ఎంతో సేవ చేసిన వారికి సమానమౌతాము.

భగవాన్ అన్ని సద్గుణాల సమ్మేళనం అని చెప్పవచ్చు. ఆయన గ్రంథాలను రచించలేదు. బోధిస్తూ ప్రయాణించలేదు. ఒక్క రోజు కూడ తిరువణ్ణామలై వదలి వెళ్ళలేదు. ఏభై నాలుగేళ్ళ పాటు అక్కడే స్థిరంగా వుండి, ఏ పత్రిక ప్రచురణనూ చేయలేదు. ఆశ్రమం యొక్క 'మౌన్టెన్ పాత్' పత్రిక ఆయన దేహం చాలించిన తరువాత పండ్రెండు సంవత్సరాలకు 1962 సం॥లో మొదలైంది. ఆయన జీవితకాలంలో పత్రికను దేనినైనా ప్రచురించమని కోరినప్పుడు మహర్షి అంగీకరించలేదు. అవసరం లేదన్నారు. రోజులో ఎక్కువ భాగం మౌనంగానే వుండేవారు.కొందరు భక్తులు తమంత తాము కొన్ని పుస్తకాలను ప్రచురించారు. భక్తుల కోరికపై మహర్షి ఏవో కొన్ని వ్రాశారు కాని, ఆసక్తి లేని అద్భుతమైన ప్రభావం వుంటుందన్న దానిని ఆయన అంగీకరించలేదు. ఆ వ్రాసిన కొంచెమూ ఇతరుల కోరిక వల్ల దయతో వ్రాశారే గాని తమ ఆసక్తి వల్ల కాదు. తమ మంచితనం యొక్క శక్తి, మౌనం యొక్క ప్రభావాల కారణంగానే

యాభై నాలుగేళ్ళ కాలంలో ప్రపంచంలో వివిధ ప్రాంతాల ప్రజలను ఆయన ఆకర్షించారు.

## దైవ కృప, మనో ధైర్యం

ప్రజలు వాడుకలో వున్న ఆచార వ్యవహారాలలో ఎవరికి మంచిదనిపిస్తే, వారు దాని ప్రకారం నడుచుకొంటారు. క్రమేపి, సాధనలో ప్రగతి జరిగితే, రెండు విషయాలు తెలియ వస్తాయి. మొదటిది మీరు భయం నుండి చాలా మటుకు విముక్తులౌతారు. భవిష్యత్తులో ఏమి జరుగుతుందనే చింత వుండదు. అది భగవాన్ కృప వల్ల మనసు యొక్క ధార్ఢ్యం వల్ల ఏర్పడుతుంది. రెండవది, ఇతరులు ఆచరిస్తున్న పద్ధతిని తక్కువ చేసి చూడరు.

ప్రతి పద్ధతికి, దానికి తగిన ప్రాధాన్యత వుంటుంది. అలాంటి సమీకృత దృక్పథం లేక విమర్శించే వారిని గురించి మాట్లాడు కొనడం జరుగుతూ వుంటుంది. ఉదాహరణకు, మనది పేద దేశం గనుక, వాడుకలో వున్న ఎన్నో పద్ధతులు, ఆచారాలను మూఢ నమ్మకాల కారణంగా ఆచరిస్తామని, ఎక్కువ మంది భావిస్తారు. ధనవంతులు ఆచరించే వాటిని పొగడుతూ, సాధారణ వ్యక్తుల పద్ధతులను తక్కువ చేసి చూస్తారు. పల్లె ప్రాంతాల్లోని ప్రజలు ఆచరించేవి మనకు అర్థం కావు గనుక వాళ్ళు తెలివిలేని వాళ్ళని భావిస్తాం.

మన సంస్కృతి యింకా కాపాడబడుతూ వుండడానికి దేశంలోని స్త్రీలే కారణం. అధునాతన మార్గాలంటే యిష్టపడే మన పురుషులు పాత ఆచారాలు మూఢనమ్మకాలని తోసిపారేస్తారు.

అలాంటివి మాకు లేవని గర్వంగా బంధువులు, స్నేహితులతో చెప్పుకుంటాం. మేము ఒక్క ధ్యానం తప్ప పూజ, జపాలను చేయమని అంటాం. మనకు వాటిలో నమ్మకం లేకపోయినప్పటికీ, వాటిని ఆచరించేవారిని విమర్శించడం మంచిది కాదు.

ప్రతి ఆచారము, నడతకు వెనుక వాటి వాటి విలువలు వుంటాయి. పూజ చేసుకోవలసిన పని లేదు, దేవుడు ప్రతి చోట వున్నాడు, అది మూఢాచారమని కొందరు భావిస్తారు. కాని మీ కార్యాలయంలో అధికారి రేపు ఆగష్టు 15వ తేదీ, జెండా ఆవిష్కరణకు రావాలని చెబితే, వెళ్ళి జెండా వందనం చేస్తాము. అలా చేయడంలో దేశభక్తి యిమిడి వుందని అంటాం. కారణాలను మాత్రమే నమ్మి నడుచుకునే వారికి జెండా వందనం, కూడ పూజ మాదిరి మూఢాచారమే అవుతుంది. విగ్రహంలో ఏముందని ప్రశ్నించే వారిని అది ఒక గుడ్డ ముక్కనే కదా దానికి నమస్కరించడ మేమిటని ఎదురు ప్రశ్నించవచ్చు. జెండా అన్నది మన దేశానికి ఒక చిహ్నమని అందుకే ఆ గుడ్డకు మర్యాద నివ్వాలి.

పూజ మూఢాచారమని అనుకుంటే, జెండా వందనం కూడ అలాంటిదే అవుతుంది, మరి నీవు నా కంటే ఏ విధంగా ఎక్కువ అని అడగవచ్చు. నేను విగ్రహాన్ని చూసినప్పుడు అక్కడ వున్న దానిని రాయి లేదా కొయ్యగా భావించను. నాకు విగ్రహం ఒక దేవుడే. త్యాగరాజస్వామి మామూలు వ్యక్తి కాదు. శ్రీరాముడి విగ్రహానికి పూజ చేసేవాడు, విగ్రహం దొంగిలింపబడి, నదిలో వేయబడి నప్పుడు ఎందుకు వదిలి వెళ్ళావని విపరీతంగా దుఃఖించాడు. కొందరు ఇంకొక విగ్రహాన్ని తెచ్చుకొని పూజించుకోవచ్చు కదా

అన్నారు. ఇక్కడ సమస్య అది కాదు. త్యాగరాజుకు సంబంధించి నంతవరకు, అప్పటి వరకు తాను పూజిస్తున్నది విగ్రహం కాదు, స్వయంగా శ్రీరామచంద్రుడే. అలాంటి శ్రీరాముడు వెళ్ళి పోవడానికి తాను ఏ అపరాధం చేశానని చాలా బాధ పడ్డాడరు. అలాంటి సందర్భాలలో మనం ఎంతో విలువను ఆపాదిస్తాం.

## విలవల ప్రాధాన్యత

స్వామి వివేకానంద మనం విలువలను ఆపాదించినంత కాలం, అంతర్గత విలువను లేదనుకోవచ్చు, ఏదేని విషయంలో భక్తిపూర్వక అభిమానం వున్న వ్యక్తికి అది శ్రీరాముడు, శ్రీకృష్ణుడు స్వయంగా వున్న భావన తప్పక కలుగుతుంది. మీ తండ్రిగారి ఫోటోను మీ గదిలో పెట్టుకున్నప్పుడు, దానిని చూసిన ప్రతిసారి, మీలో కృతజ్ఞతా భావాలు ఏర్పడతాయి. ఇతరులలో అలాంటి భావన కలుగదు, ఎందుకంటే వాళ్ళ తీరు అలా ఉండదు. ఎవరైనా ఆ ఫోటో మీద ఉమ్మితే, మీరు చాలా బాధపడతారు. తండ్రి గారి ఫోటోను పూజించక పోవచ్చుగాని ఎవరినీ అలా చేయనివ్వరు.

పల్లెల్లోను, పట్టణాలలోని ఫ్లాట్‌లలో కూడ ఉదయాన్నే ఇంటి ముందు ముగ్గు వేస్తారు. పల్లెల్లో నైతే అది తప్పనిసరి. అది మతంతో సంబంధం లేనిది. బియ్యపు పిండితో వేరు వేరు రకాలైన ముగ్గు లుంటాయి. ప్రతి విషయానికి వెనుక ఒక ఉద్దేశం వుంటుంది. బియ్యపు పిండితో వేయబడిన ముగ్గులను చీమలు, పక్షులు తింటాయి. అలాగే వంట ముగిసిన పిమ్మట భోజనానికి ముందు పిడికెడు బియ్యంతో ఏదో ఆధరువును కలిసి బయట పడేస్తే

పక్షులు ప్రత్యేకించి కాకులకు అది ఆహారమౌతుంది. ఇంటి ముందు ముగ్గు లేకపోతే, అక్కడ జననమో లేదా మరణమో జరిగి వుంటుందన్నది తెలుస్తుంది. ఇవి ఎంతో చిన్న విషయాలనిపించ వచ్చు. కాని విచారించకనే సమాచారాన్ని తెలుపుతాయి.

## అలవాట్లు సంస్కృతికి సూచికలు

ఒకరికొకరు ఎదురయినప్పుడు నమస్తే అని చెప్పడం, ముస్లిం సంస్కృతిలో ఆలింగనం చేసుకొనడం శుభాకాంక్షలు చెప్పు కొనడాన్ని సూచిస్తాయి. పాశ్చాత్యులు హస్త చాలనం చేస్తారు. మనిషి ఇంకా సాంస్కృతిక పరిణతి చెందని కాలంలో పూర్వం ఒకరిపైన ఒకరు దాడి చేసుకునే రోజుల్లో ఇలాంటివి ఎదురుపడ్డ వ్యక్తికి ఏ ఆయుధంతోను అపకారం చేయడం లేదనడానికి చిహ్నంగా ఉండేది. ప్రతి ఒకటి అర్థవంతమైనదని మనకు తెలుస్తుంది. అందుకే ఒక ఆచారం లేదా అలవాటు యొక్క ఉద్దేశం గ్రహించ కుండా విమర్శించడంలో అర్థం లేదు.

పూజ చేయడానికి సన్నద్ధమయ్యే ముందు, దేవుడిని ఆవాహన చేసి, విగ్రహంలో శక్తిని యిమ్మని ప్రార్థిస్తాం. ఇక అది విగ్రహం కాదు, స్వయంగా పూజించదలచుకున్న దేవుడేనన్న మాట. భగవంతుడు మనలోను, బాహ్యంగాను ఉన్నాడన్న ఊహ. ఆ తరువాతి దశల్లో ఆయన అన్ని చోట్ల, ఉన్నాడని గ్రహించ గలుగుతాం. ఆ స్థాయికి చేరిన తరువాత పూజ చేయాల్సిన అవసరం లేదని తెలుస్తుంది. ఇరవై సంవత్సరాల పాటు రోజులో మూడుసార్లు పూజ చేస్తూ వుండిన కంచి ఆచార్యులు పూజను మానేశారు.

అలాగని పూజ చేయడం మీద నమ్మకం ఆచార్యులకు పోయిందని కాదు. అందరూ ఆ స్థాయికి చేరి వుండరని, ఆ తరువాత లోపల వున్న దేవుడిని ఆత్మపూజతో ధ్యానం ద్వారా ఆరాధించాలని ఆచార్యుల ఉద్దేశం. భగవాన్ రమణ మహర్షి తమ పదహారవ ఏటనే ఈ విషయాన్ని గ్రహించారు. కాని ఆయన ఎవరినీ, పూజ చేసుకోవద్దని చెప్పలేదు.

ప్రాథమిక దశలో రోజంతా ధ్యానం చేయడం వీలు కాదు గనుక, కొంతసేపు పూజ, కొంతసేపు ధ్యానం, కొంతసేపు పుస్తక పఠనం, ఇలాగ ఆరాధన సాగించాలని భగవాన్ చెప్పేవారు. ఏది ఏమైనపపటికి, దైవ కృప ధ్యానం నిరంతరం చేయడానికి అవసరం. కాని అలాగ చేయలేని వారిని తక్కువ చేసి చూడరాదు. యథార్థంగా ఆధ్యాత్మిక భావాలున్న వ్యక్తి యితరుల నమ్మకాలను విమర్శించ రాదు. బుద్ధి పరమైన ఆలోచన కంటే యథార్థంగా ఆచరించేది ముఖ్యం. ఏ వ్యక్తి గాని తనకు ఇది ఒక్కటే జన్మ అని భావిస్తే, నేను ఎవరు, ఇదేమిటి అని విచారించి, చూస్తే పునర్జన్మ లేనప్పుడు ఏ విధమైన మానసిక అవిశ్రాంతత కలుగదు. పునర్జన్మ వుందను కొంటే ఆ విశ్రాంతి వుండదు. సాధన మరింత తీవ్రమవుతుంది. దానికి భగవత్కృప కావాలి. వైరాగ్య ధోరణి నిలబడ డానికి కూడ అంతే. వైరాగ్యం అబ్బితే, దయాగుణం మాత్రమే మిగులుతుంది.

÷ ÷ ÷ ÷ ÷

# శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు
## (శ్రీదేవరాజ ముదలియార్)

(గత సంచిక తరువాయి) అనువాదం: జి. శ్రీహరిరావు

### ఆరవ అధ్యాయము

శ్రీ భగవాన్‌ను గురించిన ఎటువంటి రచనైనా వారి హాస్యము గురించి రాయకపోతే అది సంపూర్ణము కాదు. వారితో సన్నిహితంగా మెలగే అవకాశం లేని భక్తులకు, వారి హాస్యము గురించీ, చతురోక్తుల గురించీ తెలిసే అవకాశము లేదు. అసలు శ్రీ భగవాన్‌లో హాస్యముంటుందని కూడా ఎవరూ అనుకోరు. శ్రీ భగవాన్ వంటి ఋషులలో అంత హాస్యముంటదని నేను కూడా అనుకోలేదు. వారి చివరి రోజులలో, ఆ రాక్షసి పుండు వల్ల భరింప లేని బాధ ఉంటుందని డాక్టర్లు చెప్పే వారు. ఆ స్థితిలో కూడా, శ్రీ భగవాన్ ఆ పుండును ఒక లింగముగా పోలుస్తూ చలోక్తులాడే వారు. ఆ సన్నివేశాలను వర్ణించడం దుస్సాధ్యము. వారితో నా సహచర్యము మొదలయిన తొలి రోజులలో నేను విన్న రెండు హాస్య సన్నివేశాల గురించి ఇప్పుడు తెలియపరుస్తాను.

శ్రీ భగవాన్ పవలకున్రులో ఉన్నప్పుడు వారికి ఇంకా 20 సంవత్సరాలు నిండలేదు. బాహ్య ప్రపంచం గురించి ఈషణ్మాత్రము కూడా స్పృహ ఉండేదికాదు. శ్రీ భగవాన్ తల్లిగారూ, యితరులూ వచ్చినప్పుడు వారు గాఢమైన ధ్యానంలో ఉన్నట్లుగా కనిపించేవారు. తలుపు బయటనుండి తాళము వేసి వుండేది.

పాపం, వాళ్ళు ఊళ్ళోకి వెళ్ళి భోజనం చేసి వద్దామనుకున్నారు. అలాగే తిరిగి వెళ్ళిపోయారు. కానీ, శ్రీ భగవాన్‌కి తలుపుని తాళంతో సహా ఎత్తి వేయవచ్చునని తెలుసు. అలాగే తను బయటికి వెళ్ళి పోయారు. ఆ వచ్చిన వాళ్ళు తిరిగి వచ్చి చూస్తే, అలాగే తలుపు తాళం వేసే వుంది, లోపల శ్రీ భగవాన్ లేరు. బహుశా ఇదంతా శ్రీ భగవాన్ సిద్ధులవల్ల అని వాళ్ళు అనుకున్నారు. కొద్దిసేపు తరువాత, వాళ్ళు వెళ్లిపోయినాక, శ్రీ భగవాన్ తిరిగి అదే విధంగా లోనికి ప్రవేశించారు. ఈ సందర్శకులు మళ్ళీ వచ్చేసరికి శ్రీ భగవాన్ లోపల వున్నారు. ఆయన సిద్ధుల గురించి, వాళ్ళ నమ్మకం ఇంకా బలపడింది. నిజానికి వచ్చి పోయే వాళ్ళ వల్ల కలిగే ఇబ్బందులు తగ్గించుకోవాలని శ్రీ భగవాన్ ఉద్దేశ్యం. ఆ వచ్చిన వాళ్లూ, ఆ తలుపు రహస్యం గురించి అడగలేదు; శ్రీ భగవాన్ కూడా వివరించనూ లేదు. చాలాకాలం తరువాత శ్రీ భగవాన్ ఈ వృత్తాంత మంతా మాకు వివరించినపుడు, అందరమూ పకా పకా నవ్వాము.

ఇంకొకసారి, శ్రీ భగవాన్ కొండ మీద ఉన్నప్పుడు, ఒక భక్తుడు ఆయన దర్శనానికి వచ్చారు. ఆయన వచ్చినప్పుడు శ్రీ భగవాన్ ఒక్కరే ఉన్నారు. వచ్చినాయన, "స్వామి లేరా?" అని అడిగారు "బయటకు వెళ్ళారు" అని సమాధానమిచ్చారు, శ్రీ భగవాన్. కొద్ది సేపు వేచియుండి, ఆ వచ్చినాయన తిరిగి వెళ్ళిపోయారు. తిరుగు దారిలో ఆయనకు, శ్రీ భగవాన్ చిరకాల భక్తురాలు ఎచ్చమ్మగారు కనిపించారు. ఆయన చెప్పిన వుదంతము విని, 'స్వామిని నేను చూపిస్తాను రండి', అని తనతో తీసుకు వెళ్ళారు.

ఆయనతో అలా చెప్పినది శ్రీ భగవానే అని విని, అలా చెప్పటం సబబేనా? అని అడిగారు.

“నా ముఖం మీద నేనే స్వామిని అని బోర్డు పెట్టుకుని తిరగనా ఏమిటి?” అని సమాధానమిచ్చారు శ్రీ భగవాన్. ఈ సంగతి కూడా నేను శ్రీ భగవాన్ స్వతహాగా తామే చెబితే విన్నాను. ఈ రెండు సంఘటనలూ శ్రీ భగవాన్ హాస్యాన్నే కాక, వారి వినయశీలతను కూడా తెలియచేస్తవి. ఆర్భాటమూ, పటాటోపమూ శ్రీ భగవాన్‌కు అసలు నచ్చేవి కావు. ఆయనతో సన్నిహితంగా మెలిగిన భక్తులకు యీ విషయాలు బోధ పడేవి.

ఒకసారి శ్రీ భగవాన్ చర్మము మీద కొన్ని కురుపులు బాగా లేచాయి. అప్పుడు డా. మెల్కోటే ఆశ్రమంలో ఉంటున్నారు. శ్రీ భగవాన్ కాళ్ళ మీద చాలా కట్లు కట్టారు. శ్రీ భగవాన్ వాటి గురించి కాల్‌కట్టు అని చమత్కరించారు. తమిళంలో ఆ పదానికి రెండు అర్థాలున్నవి. ఒకటి కాళ్ళకు కట్టబడేవి; రెండు తన మీద ఆధారపడి ఉండేవారని గానీ, బాధ్యతలనీ గానీ.

ఆ సందర్భములో నేను, “మేమందరమూ మీ మీద ఆధారపడి ఉన్న వాళ్ళమే! మీ కాళ్ళను అంటి పెట్టుకుని ఉంటున్నాము” అన్నాను.

ఒక సమయంలో శ్రీ భగవాన్ వళ్ళంతా కీళ్ళ నెప్పుల లాంటి నెప్పులతో బాధ పడుతున్నారు. కొంత మంది అదృష్టవంతులు శ్రీ భగవాన్ దేహానికి మాలీషులాగా చేసేవారు. భక్తుల ప్రార్థనలను

మన్నించి శ్రీ భగవాన్ కొన్నిసార్లు ఒప్పుకునే వారు. కొద్ది రోజుల తరువాత ఆపేశారు. ఒక రోజున పరిచారకుని వద్ద నుండి మాలీషు చేసే తైలము తీసివేసుకుని, నవ్వుతో ''నన్నూ చేసుకోని! ఈ కాల మాలీషు చేసి మీరు పుణ్యము సంపాదించుకోవాలను కొంటున్నారు.

నన్ను కూడా కొంచెం పుణ్యము సంపాదించుకోనివ్వండి'' అని తనకు తానే రుద్దుకోసాగారు.

ఇంకోసారి తమ కాళ్ళ కీళ్ళ నెప్పులకు చికిత్స చేస్తున్న డా. శ్రీనివాసరావు గారిని ఉద్దేశించి శ్రీ భగవాన్ ఇలా అన్నారు, ''చూడండి, నా కాళ్ళకు మీరంటే చాలా ఇష్టం. మీరిక్కడే ఉండాలనే కోర్కెతో అవి బాగు పడనంటున్నవి''.

శ్రీ భగవాన్ ఏదైనా కథ చెబితే, తను గొప్పనటులై పోతారు. వారు చెప్పే కథను మనం ప్రత్యక్షంగా చూస్తున్నట్లుంటుంది. ఒకసారి వారు చెప్పిన యీ కథను విన్నాను నేను. మనిషిలో అహం ప్రవృత్తి ఇతరులను మోసం చేయాలనుకొని తనని తానే ఎలా మోసం చేసుకుంటుందో చెప్పడానికి ఈ కథ గొప్ప ఉదాహరణ. శ్రీ భగవాన్ చెప్పినట్లుగా కళ్ళకు కట్టినట్లుగా నేను చెప్పలేను. సూక్ష్మంగా వారు చెప్పిన కథాసారం మాత్రం తెలియచేస్తాను.

అయినా కూడా వారు చెప్పిన కథలో ఎంత హాస్యమున్నదో మనకు బాగా తెలుస్తుంది. ఒక ఊరిలో అహంకారభరితుడైన వ్యక్తి ఒకడుండేవాడు. అతనికి సేవకుడిని నియమించుకనే ఆర్థిక స్థోమత

కూడా లేదు, కానీ సేవకుడు లేకపోతే ఎవ్వరూ తనను గౌరవించరని అనుకునేవాడు. ఒకసారి ఏదో పనిమీద పక్క గ్రామానికి వెళ్ళి రాత్రి కూడా అక్కడ ఉండిపోవలసి వచ్చింది అతనికి. బట్టలూ, యితర వస్తువులూ ఒక మూట కట్టుకుని బయలుదేరాడు. పక్క ఊళ్ళో ఒక ఇల్లు చూచాడు. ఆ ఇంటికి బయట ఒక గట్టూ, లోపలికి వెళ్ళే దారిలో ఇంకో గట్టూ ఉన్నవి. ఇంట్లో వాళ్ళందరూ లోపల వున్నప్పుడు, ఎవరూ చూడకుండా లోపలికి వెళ్ళి తన మూటను వదిలి పెట్టి వెళ్ళిపోయాడు.

కొద్దిసేపు తరువాత వెనకకు వచ్చి, బయటున్న ఇంటి వాళ్ళతో, "నా సేవకుడెవరైనా ఇక్కడకు వచ్చాడా? నా మూటను ఇక్కడే వదిలి పెట్టానని చెప్పాడు," అని అడిగాడు.

మేమెవరినీ చూడలేదనీ, లోపల చూచి చెబుతామని, లోపలకు వెళ్ళారు. తిరిగి వచ్చేటప్పుడు ఆ మూట తీసుకు వచ్చి, "చూడండి, ఇది మీదేనా?" అని అడిగారు.

"ఆ! ఇదే! వీడెప్పుడూ ఇంతే. ఎక్కడ తిరుగుతున్నాడో ఏమిటో? ఎప్పుడు వస్తాడో తెలియదు", అని వాపోయాడు మన మిత్రుడు.

ఆ ఇంటి వాళ్ళు, తమకు సాధ్యమయిన ఆతిథ్యమిచ్చి, అతనిని బయట గట్టు మీద పడుకోనిచ్చారు. తన పక్క ఏర్పరుచుకొని, ఇంటి వాళ్ళు బయట తలుపు వేసుకున్నాక ఇతను లోపలి వాళ్ళకు వినిపించేలాగా గట్టిగా, తన సేవకుడు తిరిగి వచ్చినట్లు

తన ఒళ్ళు పిసుకుతున్నట్లు నటిస్తూ, అరవడం మొదలు పెట్టాడు. ''ఏరా వెధవా ఎక్కడకు పోయావు ఇప్పటిదాకా? నీ ఉద్యోగం పీకి పారేయాలి అసలు. సరిగ్గా పిసుకు. లేకుంటే నీ పని పడతాను.''

''ఆ! అక్కడే! ఇక్కడ కొంచెం వొత్తు. అలా!'' అంటూ నటించ సాగాడు. తనను తాను అప్పుడప్పుడు కొట్టుకుంటూ, తన సేవకుడు నిజంగా ఒళ్ళు పిసుకుతున్నాడని ఇంట్లో వాళ్ళు అనుకోవాలని అతని ఆత్రం!

ఈ తమాషా కొద్దిసేపు నడిచాక, ఇంట్లో ఒకతను, యీ సేవకుడు ఎలాంటివాడో చూడాలని, కిటికీ కొంచెం తెరిచి తొంగి చూశాడు. ఆయనకు నాటకం మొత్తం అర్థమై పోయింది. ఇంట్లో వాళ్ళు మాత్రం బయట పడలేదు. నీ నాటకం మాకు తెలిసి పోయిందిలే! అని మన మిత్రుడికి చెప్పలేదు. ఏమీ తెలియనట్లుగానే ఉండి పోయారు.

మరునాడు ఉదయం ఆ కుహనా యజమాని, ఉపాహారం చేసి బయటకు వెడుతూ, ''కొద్దిసేపు తరువాత మా నౌకరు వచ్చి మూట తీసుకుపోతాడు'', అని చెప్పి, ఆ మూట లోపలి గట్టు మీద పెట్టి వెళ్ళిపోయాడు.

ఇంట్లో వాళ్ళు లోపల ఉన్నప్పుడు నెమ్మదిగా మూట తీసుకొని పోదామని ఇతని పన్నాగం. కాని ఇతని వ్యవహారం మొత్తం తెలుసు కన్న వాళ్ళు, ఈయన బయటకు వెళ్ళగానే, ఆ మూట తీసి దాచి పెట్టారు. ఈయన తిరిగి వెళ్ళి, మూట కనిపించక, ఏమీ తోచక,

మూట గురించి ఇంట్లో వాళ్ళని అడిగాడు. వాళ్ళు చాలా అమాయకంగా, "మీ నౌకరు వచ్చి తీసుకు వెళ్ళిపోయాడు", అని బదులిచ్చారు.

శ్రీ భగవాన్, ఆ (లేని) నౌకరుతో మాట్లాడటం, అనుకరించి చూపిస్తుంటేనూ, మాలీషు చేస్తున్నట్లు లోపలి వాళ్ళకు వినిపించే టట్లు గట్టిగా ఒళ్ళు చరుచుకోవడం లాంటిది చేస్తుంటేనూ, మేము నవ్వు ఆపుకోలేక పోయాము.

శ్రీ భగవాన్ తనమీద తానే చతురోక్తులు విసురుకొనే వారు. చివరి రోజులలో, కాళ్ళనెప్పుల వల్ల చేతి కఱ్ఱ సహాయం లేకపోతే నడవలేకపోయేవారు. హాలు వదిలి బయటకు వెళ్ళాల్సిన సమయం వచ్చినప్పుడు, శ్రీ భగవాన్ గమనించినా లేకపోయినా, ఆయన పరిచారకుడు, ఠంఛనుగా ఆ కఱ్ఱను శ్రీ భగవాన్‌కు అందించేవాడు. ఒకసారి, ఆ కఱ్ఱను అందుకుంటూ, శ్రీ భగవాన్, ప్రాచుర్యంలో వున్న ఒక తమిళ సామెతను ఉదహరించారు; "కఱ్ఱ ఝూడిస్తే గాని కోతి ఆడదు".

ఈ ఉదాహరణలన్నీ కూడా నిజానికి శ్రీ భగవాన్ హాస్యానికి ఏ మాత్రం న్యాయం చేయలేవు. సిద్ధాంతపరమైన ప్రశ్నలకు వారిచ్చే సమాధానాలు కూడా హాస్యంతో నిండివుండేవి. శ్రీ భగవాన్ హాస్యం ఎవరినీ నొప్పించేది కాదు. ప్రశ్న వేసినవాళ్ళు కూడా నవ్వుకుంటూ వెళ్ళి పోయేవారు.

## ఏడవ అధ్యాయము

శ్రీ భగవాన్‌తో నా చివరి రోజుల గురించి చెప్పాలి. 1949 ఏప్రిల్ మధ్యకాలంలో, డా. అనంత నారాయణ రావు గారు నాకు చెప్పగా తెలిసింది. ఆయన ఆ రోజుల్లో మద్రాసులో వుండేవారు. శ్రీ భగవాన్ భక్తులు. శ్రీ భగవాన్ ఎడమచేయి పై భాగంలో ఒక కణితిలాగా వేస్తే, ఆశ్రమ డాక్టరు గారు శస్త్రచికిత్స చేసి కోసి వేశారట. ఈ మాట తెలియగానే, శ్రీ భగవాన్‌ను చూడటానికి ఆశ్రమానికి వెళ్ళాను. అప్పట్లో శ్రీ భగవాన్ ఆరోగ్య పరిస్థితి అంత ప్రమాద కరంగా వుందని నాకు తెలియదు. చూడటానికి చిన్నగా కనిపించిన ఆ కణితి నిజంగా రాక్షసపుండు అనీ, దానిని కోసివేయడం చాలా తప్పనీ నాకు ఆ తరువాత తెలిసింది. శస్త్ర చికిత్స మంచిదని పాపం ఆ డాక్టరు గారు అనుకున్నారు.

ఆ పుండు మళ్ళీ పరిమాణంలో పెరిగి శ్రీ భగవాన్‌కు చాలా బాధ కలిగిస్తున్నదనీ, శ్రీ భగవాన్‌కు ప్రాణాపాయమున్నదని నాకు నెమ్మదిగా తెలిసింది. ఇదంతా తెలిసికూడా నేను చూడటానికి పరుగున రాని పాషాణహృదయుణ్ణి అని శ్రీ భగవాన్‌కు జవాబు వ్రాశాను. చివరకు జులై 21వ తారీఖున ఆశ్రమానికి వెళ్ళాను.

ఆశ్రమానికి వెళ్ళే ముందు నేను, మద్రాసులో డా. గురుస్వామి ముదలియారు గారి దగ్గరకు వెళ్ళి శ్రీ భగవాన్ పరిస్థితంతా వివరించి, "నా కోసం మీరొకసారి వచ్చి శ్రీ భగవాన్‌ను చూడరాదా?" అని అర్థించాను.

ఆయన, ఆదివారాలే మద్రాసు బయటకు వెళ్ళగలరు కాబట్టి జులై నెల 24న వస్తానని మాట ఇచ్చారు. ఆ రోజు ఆదివారము. ఆయన ప్రయాణానికి కారు ఏర్పాటు చేస్తానంటే, అఖ్కరలేదు. నేను డా. కృష్ణస్వామి అయ్యరు గారి కారులో వెడతాను. లేకపోతే వేరే ఏర్పాటు చేసుకుంటాను'' అన్నారు.

ఈసారి శ్రీ భగవాన్ దగ్గరకు వెళ్ళినప్పుడు, ఎప్పటిలాగా రెండు వారాలుండాలా (నేను ఆశ్రమవాసిగా ఉండటం మానివేసిన తరువాత) లేక శ్రీ భగవాన్‌కు పూర్తి స్వస్థత చిక్కేదాకా ఉండాలా అనేది నిర్ణయించుకోలేదు. శ్రీ భగవాన్ అనుగ్రహం వల్ల పరిస్థితులు వాటంతట అవే నిర్ణయింపబడి నేనక్కడే ఉండి పోయాను. భక్తులందరూ ఆ సమయంలో తన దగ్గరే ఉండి, తన అంతిమ కరుణా ప్రవాహాన్ని పూర్తిగా అందిపుచ్చుకొని లాభం పొందాలని శ్రీ భగవాన్ ఉద్దేశమనుకుంటాను. నేను హాలులోకి వెళ్ళేసరికి శ్రీ భగవాన్ తపాలా చూస్తున్నారు. అప్పటికే శ్రీ భగవాన్ కొత్త హాలులో కూర్చొంటున్నారు. నేను ప్రవేశించినప్పుడు, ఎప్పటిలాగానే నా వైపు ఎంతో కరుణాపూరితమైన దృష్టి సారించారు. నేను కూర్చున్న కొద్ది నిముషాలకు, పావు తక్కువ ఐదింటికి, శ్రీ భగవాన్ తమ అలవాటు ప్రకారము మధ్యాహ్న వ్యాహ్యాళికి బయటికి వెళ్ళారు. ఆరు బయటకు వెళ్ళగానే నేను, తాల్యార్‌ఖాన్ ఒక కిటికీ దగ్గరకు వెళ్ళి కూర్చున్నాము. ఆమె భర్త గతించినందున నేను వారికి నా సాను భూతి తెలియపరచాను. ఆయన ఒక నెల క్రితము చనిపోయారు.

(ఈ రచన శ్రీ రమణాశ్రమము ద్వారా ప్రచురింప బడిన 'మై రికలక్షన్స్ ఆఫ్ భగవాన్ శ్రీ రమణ మహర్షి' అనబడే గ్రంథము నుండి అనువదింపబడినది.)

# శ్రీ భగవాన్ నా జీవితంలోకి ఎలా ప్రవేశించారు

శ్రీ దోనెపూడి వెంకయ్య

1981వ సంవత్సరం డిసెంబర్ నెలలో ఒక కార్యక్రమానికి తుని వెళ్ళ వలసి వచ్చింది. ఆ ప్రయాణానికి ఒకటి రెండు రోజుల ముందుగా నా మిత్రులొకరు 'శ్రీ రమణ లీల' అను గ్రంథమును నాకిచ్చారు. ప్రయాణములో చదువు కోవచ్చునని ఆ గ్రంథమును తీసుకొని బయలుదేరాను. విజయవాడ నుండి తుని వెళ్ళటానికి బస్సెక్కి, కూర్చొని, ముందు సీటుకు రెండు కాళ్ళు ఆనించి, గ్రంథమును చదవటం మొదలుపెట్టాను. ఏదో మాయ ఆవహించినట్లు ఆ గ్రంథ పఠనంలో మైమరచిపోయాను. తుని ముందర రైలు గేటు పడి బస్సు ఆగేవరకు నేను బాహ్య స్పృహ లేకుండా చదువుతూనే ఉన్నాను. ముఖ్యంగా శ్రీ రమణ మహర్షి పవలకున్రులో ఉన్నప్పుడు, వారి అమ్మగారు వచ్చి ఆయన ముందు కూర్చొని, గుండెలు బాదుకొంటూ ఏడ్చే ఘట్టం చదివినప్పుడు నా మనసు వికలమైంది. నేను బాగా ఆందోళన చెందాను. తల్లితో ఒక్క మాటైనా మాట్లాడక పోవటం, పలకక పోవటం, శిలా విగ్రహ సదృశ్యమైన మౌనంగా ఉండటం, వారు ఎటువంటి మహోన్నతమైన ఆత్మ స్థితిలో ఉన్నారో తెలియచేస్తుంది. తరువాతి కాలంలో తల్లికి ఎంతో సేవ చేశారు. ఎంతో గౌరవాదరములు చూపారు. శ్రీ రమణులు ఆ విషయంలో సాక్షాత్తుగా తల్లికి ముక్తి నిచ్చిన పరమేశ్వర స్వరూపులు. తల్లి ముక్తి కొరకు అరుణాచలుని

ప్రార్థించారు. వారే అరుణాచలులు గదా. ఈ విధంగా శ్రీరమణులు నా జీవితంలోకి ప్రవేశించారు.

ఆ తరువాత ఒక పుస్తకాల షాపులో, అట్టలు చిరిగిపోయిన 'శ్రీరమణాశ్రమ లేఖలు' అను గ్రంథం యొక్క ఒక చిన్న వాల్యూం/ ఒక భాగం దొరికింది. ఆ గ్రంథం యొక్క విశేషమేమిటంటే, దానిని మొదటి సారిగా చదివినవారు ఎవరైనా సరే, శ్రీ రమణాశ్రమములో శ్రీ రమణుల సన్నిధియందున్నట్లే భావిస్తారు. అది చదివినప్పటి నుండి శ్రీ రమణాశ్రమానికి ఎప్పుడు వెళ్దామా అనే తహ తహ, తపన మొదలయ్యాయి. నా ఆప్త మిత్రులు శ్రీ బెల్లాన దుర్గారావు గారు. వారితో శ్రీరమణాశ్రమం వెళ్దామని, ఐతే రాను పోను ఖర్చులు కూడా వారే భరించాలని నా కండిషన్ మరియు వారికి నా ప్రార్థన. వారు సహృదయంతో అంగీకరించారు. అలాగ 1982వ సంవత్సరం ఫిబ్రవరి 27వ తేదీన మరి ముగ్గురు మిత్రులు శ్రీ వాడపల్లి దండాయుధ పాణిగారు. శ్రీ రాళ్ళబంటి శ్రీరామ మూర్తిగారు, శ్రీ కిళాంబి అనంత శ్రీనివాసాచార్యులు గారితో కలిసి శ్రీ రమణాశ్రమం చేరుకొన్నాను. ఆ రోజుల్లో మెయిన్ గేటుకు ఎడమవైపున ఉన్న పల్లాకొత్తలో ఒక చిన్న గది వసతిగా ఇచ్చారు. మేమైదుగురుము ఆ చిన్న గదిలోనే సర్దుకొని రెండు, మూడు రోజులున్నాము. మూడు పర్యాయములు గిరి ప్రదక్షిణం చేశాము. ధ్యాన మందిరంలో ధ్యానం చేసుకొన్నాము. శ్రీరామ స్వామి పిళ్ళై గారిని, సమత్, కనకమ్మ గారిని కలుసుకొన్నాము. ఆ రోజుల్లో శ్రీ యోగి రామసూరత్ కుమార్ గారు అరుణాచల దేవాలయానికి ఎదురుగా ఉన్న సన్నని గొందిలో ఉండేవారు. ఆ వాతావరణం అంత

ఆరోగ్యకరంగా ఉండేది కాదు. ఆ విషయం మాకు తెలియదు. అయినా యోగి గారిని చూడటానికి వెళ్ళాము. వారు గదినుండి బయటకు వచ్చి 'why do you disturb me'? Go to the temple (నన్నెందుకు ఇబ్బంది పెడ్తారు, ఆలయానికి వెళ్ళండి) అన్నారు. మా శ్రీరమణాశ్రమ యాత్ర ఆ రకంగా మొదలైంది. మొదటి 12 సంవత్సరాలు శివరాత్రి నాటికి అరుణాచలం చేరేవారము. కానీ అప్పటి ప్రెసిడెంట్ శ్రీ వెంకట్రామన్ గారు పండగ రోజులలో రాకండి, సౌకర్యవంతమగు గది ఇవ్వలేము అన్నారు. అప్పటి నుండి పండుగ రోజులు ఆశ్రమ ఉత్సవ దినములు తప్పించి వెడుతుండేవారము. కాలం గడిచే కొద్దీ శ్రీ దుర్గారావు గారు, శ్రీ దండాయుధ పాణి గారు, శ్రీ శ్రీనివాసా చార్యులు గారు శ్రీ రమణైక్యం చెందారు. నేను, శ్రీరామ మూర్తి గారు, వృద్ధులమైనాము. నా శ్రీరమణాశ్రమ యాత్ర నిరాఘాటంగా 2018 వరకు అనగా 36 సంవత్సరాలు కొనసాగింది. ఆ విధంగా పులి నోటి కండవలె నన్ను శ్రీ రమణులు కబళించి వేశారని చెప్ప వచ్చును. ఇది శ్రీరమణులతో నా అనుబంధం.

**శ్రీ రమణ కేంద్రం, హైదరాబాద్‌తో అనుబంధం**

శ్రీ రమణాశ్రమ యాత్ర ప్రారంభమైన పది సంవత్సరాలకు అనగా 1992లో శ్రీ రమణాశ్రమం వారు ప్రచురించిన శ్రీ కే. స్వామినాథన్ గారి 108 నేమ్స్ ఆఫ్ శ్రీ భగవాన్, అనే ఇంగ్లీషు పుస్తకం దొరికింది. అందులో చాలా లఘువుగా అర్థాలు ఇంగ్లిషులో ఉన్నాయి. దాని సహాయంతోను, మరియు ఈ పది సంవత్సరాలు

అధ్యయనం చేసిన రమణ సాహిత్య సహాయంతోను, ఎంతో కష్టపడి, నేను, శ్రీ రాళ్ళ బండి శ్రీరామ మూర్తి గారు (మా పెద తల్లి కుమారులు) కలిసి శ్రీ రమణ అష్టోత్తర శత నామాలకు తెలుగులో అర్థము, తాత్పర్యము, వ్యాఖ్యానము, విశేషాంశములతో ఒక వ్యాఖ్యానము తయారు చేశాము. ఇందులో శ్రీ రమణ సాహిత్యములోని అనేక అంశములు జోడించి, స్వతంత్ర వ్యాఖ్యాన గ్రంథముగా రూపొందించాము. దాని వ్రాత ప్రతిని శ్రీ రమణా శ్రమము వారికి పంపాము. శ్రీ రమణ మహర్షుల అనుగ్రహ సూచకమో అన్నట్లు శ్రీ రమణాశ్రమము నుండి ఒక ఉత్తరం వచ్చింది. ఈ గ్రంథమును వారెంతో మెచ్చుకొన్నారు. వారేమన్నారంటే 'ఈ గ్రంథాన్ని మేము ఆశ్రమ ప్రచురణగా ప్రచురిస్తాము. ప్రింటింగు వ్యవహారమంతా మీరు చూడండి. మాకు కొటేషన్ పంపండి. డబ్బు పంపుతాము'. దానితో పాటే పుస్తకం సైజు, అంతా ఎలా ఉండాలి ఇత్యాది మిగిలిన వివరాలు పంపారు. అంతేగాకుండా హైదరాబాద్ శ్రీ రమణ కేంద్ర వ్యవస్థాపక అధ్యక్షులు డా. కే.యస్. గారిని కలిసికొని, వారి ఆశీస్సులు పొందండి అని వ్రాశారు.

అప్పుడు నేను, శ్రీ రాళ్ళబండి శ్రీరామ మూర్తిగారు హైదరాబాద్ వెళ్ళాము. ఆ కాలములో ఉస్మానియా విశ్వ విద్యాలయ ప్రాంగణంలోని గాంధీ భవన్‌లో శ్రీరమణ కేంద్రం పనిచేసేది. అక్కడకు వెళ్లి, శ్రీరమణ కేంద్రం సత్సంగంలో పాల్గొని, శ్రీ కే.యస్. గారిని కలిసి, వారికి పాదాభివందనములు ఆచరించాము. మేము వచ్చిన పని వివరించి వారి ఆశీస్సులు కోరాము. వారేమన్నారంటే, ఆశ్రమం వారు నాకు ఆ గ్రంథాన్ని పంపారు. నేను దానిని

చదివించుకొని విన్నాను. చాలా బాగుంది అని ఆశీర్వదించారు. వారిని ఎప్పుడు కలియుటకు వీలవుతుందో కనుగొన్నాము. సాయంత్రం వారింటికి రమ్మన్నారు. వారితో సమయం తీసుకొని నేను, శ్రీరామ మూర్తిగారు, మరియొక మిత్రులు శ్రీ యు. లక్ష్మణ రావు గారు (80 ఏండ్ల వయసువారు, రమణ భక్తులు) శ్రీ కే.యస్. గారింటికి వెళ్ళాము. వారింట్లో అరుణాచల నామము మంద్రస్వరంతో వినిపిస్తూంటుంది. వారికి నమస్కరించి, భగవాన్‌ను గురించి రెండు మాటలు చెప్పమని కోరాము. వారు ఇరవై నిమిషాలు మాట్లాడారు. మాట్లాడినంత సేపు ఆనంద భాష్పాలు కారుతూనే ఉన్నాయి. మేము కూడా ఆనంద భాష్పాలు రాల్చాము. శ్రీ కే.యస్. గారి శ్రీమతి మాకు తేనీటి పానీయాలేవో ఇచ్చారు. పిమ్మట వారి నుండి సెలవు తీసికొన్నాము. ఆ రకంగా రమణకేంద్రం హైదరాబాద్‌తో పరిచయ భాగ్యం కలిగింది.

తరువాత రమణ కేంద్రానికి అనేక పర్యాయములు వెళ్తూ ఉన్నాము. కొన్ని పర్యాయములు అక్కడ మాట్లాడటం కూడా జరిగింది. ప్రొఫెసర్ లక్ష్మి నారాయణ్ గారు ''ఫేస్ టు ఫేస్ విత్ రమణ మహర్షి'' అనే గ్రంథాన్ని వ్రాశారు. దానిని శ్రీ పి.యస్. సుందరం గారు 'శ్రీరమణ మహర్షితో ముఖాముఖి' అని తెలుగులోకి అనువాదం చేశారు. తెలుగు అనువాద గ్రంథ ఆవిష్కరణ సభలో ప్రధాన వక్తగా ఉపన్యసించారు. అప్పటి నుండి శ్రీ రమణ కేంద్రంతో ఏర్పడ్డ అనుబంధం ఇప్పటికి కొనసాగుతూనే ఉంది.

ఓం నమో భగవతే శ్రీ రమణాయ

# కమలవాసిని "కమలాత్మిక"

రేణుక అయ్యల సోమయాజులు

అభితో వ్యాప్తం వ్యక్తం తేజః కలయన్ కమలా కరుణాం లభతే

(అంతటను వ్యాపించియున్న స్పష్టమగు తేజస్సును గ్రహించు సాధకుడు లక్ష్మీదేవి యొక్క కరుణా కటాక్షాన్ని నొందగలడు)

కమలము అనగా తామరపువ్వు. ఇది కోమల తత్త్వానికి చిహ్నము. పద్మం అందంగా కూడా వుంటుంది. కావున కమలాత్మిక యొక్క ఆసనము కమలము. చేతులలో ధరించేవి కమలములు. "కమల" అనగా కోరికలను తీర్చేవి యని, నీరు అని కూడ అర్థాలున్నాయి. వీటిని బట్టి ఈ దేవతా మూర్తి బహు సుందరమైనది, తేజము యొక్క అంశగాన లక్ష్మీకళ గలది అని తెలియుచున్నది. జగానికి ప్రతిరూపం 'గజము' కావున గజములచే పూజింపబడునదై ఈమె "గజలక్ష్మి" కూడ అయినది. "లక్ష్మి" అంటే శోభ, "మహాలక్ష్మి" అంటే గొప్ప శోభ. ఈమె త్రిగుణాత్మిక, ఆద్యారూపిణి, ఐశ్వర్య ప్రదాయినిగా సాధకుల కోర్కెలను తీరుస్తుంది. పార్వతియే ఈ తైజస రూపాన లక్ష్మి లేక కమల అయినది.

కమలాత్మిక-త్రిపుర సుందరి-సుందరీ విద్యయే కమలాత్మికకు కూడా వ్యాఖ్యానం. అయితే ఈమె "హృదయస్థ" అనగా హృదయము నందు నివసించి ప్రకాశించేది. అందుచేతనే ఆమెను "కమలాత్మిక" అన్నారు. ప్రజ్ఞానం, విజ్ఞానం, శుద్ధ జ్ఞానం ఈ మూడింటిని ఈమె ప్రసాదిస్తుంది. దశమహా విద్యలలో ఈమె పదియవది. కమలాత్మిక అనగా లక్ష్మిని, సిద్ధిని యిచ్చునది. ఈమె

యొక్క మంత్రము కూడ ‘‘శ్రీవిద్య’’ యనబడును. ఈమెను ఉపాసించిన వైభవము సిద్ధించును. మోక్షము కోరువారికి మోక్షము కలుగును.

ఆగమ విస్మృతి కైర విణీనాం బోధ మజస్ర మసావిదదానః।

పాతు మహేశ వధూవదనాంశో హాస శశీ సకలాని కులాని॥

(వేదం శాస్త్రములను చదివిన పండితులు హృదయములను కలువలకు చంద్రుడులాగ విజ్ఞాన వికాసము కలిగించేది మహేశ్వరీ యొక్క చల్లని నగవుల మొలకలు మా భారత వంశజులను కాపాడుగాక)

కావ్యకంఠుని ఇష్టదేవత ‘ఉమ’ భువనేశ్వరము నందు ఆమె అతనికి ముందుగా మధుకటాక్ష ప్రాప్తిని కలిగించింది. ఈ నాఆనికి నిర్వచనం అనేకులు అనేక రకాలుగా చేసారు. మరి వారు ఆమె స్వరూపాన్ని చూసారో లేదో తెలియదు గాని వాసిష్ఠుడు ఆమెను చూచాడు. చూచిన భావనతో ఆమెను కొలిచాడు. ‘ఉ’ అనగా శివుని యొక్క ‘మా’ అనగా ‘మాతీతమా’ పరిమాణ శక్తి యని అకారాది వికారాలకు అతీతంగా నామ వివరణ చేసారు. ఇంత చక్కగా తన తత్త్వమును అతనికి జూపిన ఆ పరాదేవత ఎవరో కాదు. ఆమెయే ‘అపీతకుచాంబ’. ఆమెయే కావ్యకంఠుని ‘ఉమ’.

ధర్మ సంస్థాపనకు, సంస్కృతి పరిరక్షణకు ఋషి సూత్రధారి. కళంకితమౌతున్న లేదా సంస్కృతికి మూల ఉత్తేజం కల్గించాలని ఉద్యమించిన ఋషి పరంపరలో కడపటి వారు గణపతి ముని. వారి జన్మ వెనుక దేవ రహస్యం దాగి వున్నది. శ్రీరమణ-గణపతుల సమిష్టి జీవన రహస్యం ‘తపస్సు’ అనే పదానికి నిర్వచనం. వారిది

జన్మజన్మాంతర బాంధవ్యం. వేద సంస్కృతి యందు చెప్పబడిన గురు శిష్య పరంపరకి అడ్డం పడుతుంది వారి జీవితం.

ఆదిశంకరుల వారి బోధకళాచాతుర్యాన్ని నాయన లోను, మౌనతత్త్వాన్ని మహర్షిలోను మనం గమనించవచ్చు. వాచస్పతి నాయన. మౌని శ్రీ భగవాన్, కాని ''ముని''గా నాయన ''మహర్షి'' గా శ్రీ రమణులు చలామణి అగుట విశేషం.

అతను వ్రాసిన వేదాంత గ్రంథాలు నిత్యనూతన జ్ఞాన దీపికలు. పరమేశ్వరుడైన ఈ మహనీయుని నిత్య స్మరణం చేయటం మన కర్తవ్యం. అదే వారికి మనం అర్పించే శ్రద్ధాంజలి.

* * * *

## శ్రీ రమణులు మరియు అరుణగిరి

శ్రీరమణులు మరియు అరుణగిరి -- వీరిరువురికీ అభేదం. శ్రీరమణులు, అరుణగిరికి భిన్నముగా తమను తాము ఎన్నడూ భావించలేదు. అరుణగిరిని ఆత్మస్వరూపంగా శ్రీ రమణులు భావించారు. అద్వైతామృతాన్ని సగటు మానవులకు అందించడానికి అరుణగిరి మానవరూపం దాల్చి శ్రీ రమణులుగా పుడమి మీదకి వచ్చెను. ఈ విధంగా శ్రీ రమణులు అరుణగిరితో ఎల్లప్పుడు అభిన్న స్థితిలో ఉండేవారు. ఎందుచేతననగా రమణులు సదా సహజాత్మ నిష్ఠలో రమించేవారు.దినచర్యలో భాగంగా చేసే ప్రతి పని యందు కూడా ఆత్మనిష్ఠ నుండి వైదొలగకుండా ఉండటం శ్రీరమణులకు ఎంతో సహజంగా ఉండేది. శ్రీ రమణుల జీవితంలో చోటు చేసుకున్న ఎన్నో సందర్భాలలో మనం ఈ విషయాన్ని గ్రహించ వచ్చు. నవమణిమాలలో చివరి శ్లోకమునందు శ్రీ రమణులు అరుణగిరిని స్తోత్రం చేస్తూ, ''అరుణాచలా, నన్ను ఈ లోకంలోకి తీసుకువచ్చిన తల్లిని మరియు తండ్రివి కూడా నీవే స్వామీ....'' అని అరుణగిరిని ఎంతగానో కీర్తించి, స్తుతించారు. మూలం: శ్రీమతి కనకమ్మగారు రచించిన ఆంగ్ల గ్రంథము- చెరిష్డ్ మెమొరీస్

# Flame Without Smoke

(Talk 32)

Dr K Subrahmanian

We sometimes have the strange experience of being possessed by God. However short a period this experience may last, it gives us tremendous happiness. It is an experience that we can't explain through words. When we are possessed by God, we have no individual will; what the other person says, we do. We must, however, remember that it is God who possesses us; we can't possess him. When we suddenly realise that we are no longer in his possession, we cry and say, "O Lord! Why have you left me? I thought you would keep me in your possession all the time."

In everyday life, when you are friends with somebody, you are very happy when you are in that person's company. But the moment one of you begins to assert yourself, and starts making demands on the other, the relationship immediately collapses. You give yourself to another only when there is independence; no one wants to be dependent on another. Love is something that should come naturally; the moment there is a sense of compulsion that you should love somebody, then you know it is not true love. Under normal circumstances, you never tell yourself that you should love your children; it is something that comes naturally, without any compulsion or analysis. When you love a person, you love the person even when others say that the person is bad or is not good enough for you. For example, your neighbours may constantly complain about

your children, but you still continue to love them because love is not calculative; it is not based on reason. In other words, there is no thinking involved. The moment you calculate, and you think in terms of yourself, and what it is that you can get out of the relationship, then it is not love.

When you are in love, there should be great freedom for the other person to do what he or she wants to. Where there is love, there is no imposition of any kind, and where there is no imposition of any kind, whatsoever, we accept people for what they are. There should be no standardisation - you should not expect people to behave in the manner you expect them to. Neither should you impose your views on others. The object is to see that everybody is happy. If I can do something to make an individual happy, I should do it without expecting anything in return. Bhagavan was living in *shanti* all the time; he was there for people who sought his advice, and for those who did not. There were people who never sought his grace, and yet, they were shown grace. There were people who stayed with Bhagavan for years and years, and yet, they said that Bhagavan never showered his grace on them.

What is love? Love is when you feel that you cannot exist without the other person. You think of the person by day, and dream of him/her at night. You want to give the person something as a token of your love. When you do that, both you and the receiver are very happy; neither of you calculates the value of the thing given. It's like when your small child, who has been given a *ladoo* by his mother, offers you a small piece of it. You are delighted that the

